సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 12, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

# కుల గణన చారిత్రాత్మక నిర్ణయం



## రాజకీయ ప్రయోజనాల కోసం సర్వే పై తప్పుడు విమర్శలు

## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో

దేశంలో ఏ రాష్ట్రంలో చేను విధంగా తెలంగాణ రాష్ట్రంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన సర్వే నిర్వహించడం చారిత్రాత్మక నిర్ణయం అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ రాష్ట్రంలో నిర్వహించిన విధంగా 94,863 ఎన్ని మారేటర్స్, 9628 సూపర్వైజర్స్, 76 వేల డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా కేవలం 50 రోజుల్లో ఈ సర్వే

మిగతా 2లో

# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ సమక్షంలో నిర్వహించడం జరిగింది. నల్గొండ జిల్లా కలెక్టర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో ఈ నెల 3 నుండి 10 వరకు స్వీకరించిన నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. సోమవారం నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ కాగా, నామినేషన్ల సమయం ముగిసిన తర్వాత మొత్తం (23)మంది అభ్యర్థులు (50) నామినేషన్ సెట్లను దాఖలు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం నామినేషన్ల పరిశీలన సందర్భంగా ఇండిపెండెంట్ అభ్యర్థి తుండు ఉపేందర్ నామినేషన్ పత్రాలపై సంతకం లేని కారణంగా రిటర్నింగ్ అధికారి ఆయన



నామినేషన్ ను తిరస్కరించారు. దీంతో వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 22 మంది అభ్యర్థులు నిలిచారు. నల్గొండ అదనపు కలెక్టర్, వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సహాయ




రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు ఉన్నారు.

# చండూరు పిహెచ్‌సి కలెక్టర్ అకస్మిక తనిఖీ

## స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి ఆరు నెలల్లో నూతన బిల్డింగ్ పూర్తి చేయాలి

## ఆకస్మిక తనిఖీలో సిబ్బంది సేవలు సంతృప్తి



చండూరు, మేజర్‌న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల చికిత్స పొందడం వర్షాకాలంలో కష్టమేనని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం చండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు ఎలా జరుగుతున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణి మహిళలుకు సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా డాక్టర్లు గర్భిణీ స్త్రీలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. హాస్పిటల్ బిల్డింగు శిథిలావస్థకు చేరడంతో తాత్కాలిక అద్దె భవనంలోనైనా సేవలకు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారులకు సూచనలు చేశారు. రోగుల సేవ కోసం ప్రైవేట్ బిల్డింగ్‌లో ఏర్పాటు చేస్తే అద్దె ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించేందుకు ఎన్నికల కోడ్ ఉన్న సరే.. ఎమర్జెన్సీ ఉన్నందున ప్రభుత్వంతో అనుమతి తీసుకొని బిల్డింగ్ నిర్మాణం.పూర్తి చేయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించాలని వైద్య సిబ్బంది సేవలు సంతృప్తిగా ఉన్నాయని వెలిబుచ్చారు. చండూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు వైద్య అధికారులు చొరవ చూపాలని, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను, జిల్లా ఆస్పత్రిలో దరఖాస్తు చేసుకున్న మెరిట్ వారికి ప్రాధాన్యత కల్పిస్తూ ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని జిల్లా వైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీసీ బాలికల హాస్టల్ తనిఖీతో పాటు, బోడంగపర్తి జ్యోతిరావు బాబులే గురుకుల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ శ్రీదేవి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తాసిల్దార్ దశరథ, అధికారులు తదితరులున్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారుల ది కీలకపాత్ర

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా బ్యూరో

గ్రామపంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులు స్టేజి -1,2 అధికారులది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె ఆదిత్య భవన్లో గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజి వన్, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో సొంత నిర్ణయాలను తీసుకోవద్దని, ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించాలని ఆమె తెలిపారు. ఎన్నికలలో ఎలాంటి పక్షపాతానికి, బంధుప్రీతికి తావు లేకుండా పనిచేయాలని, ఒకవేళ ఎన్నికల్లో ఎవరైనా పొరపాట్లు చేసినట్లయితే ఎవరిని ఉపేక్షించడం జరగదని,

మిగతా 2లో

# పెద్దగట్టు జాతర సందర్భంగా వాహనాల మళ్ళింపుకు రూట్ మ్యాప్

## ఈనెల 16 నుంచి ఆంక్షలు : జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రెండవ అతిపెద్ద జాతర దురాజుపల్లి పెద్దగట్టు జాతర ఫిబ్రవరి 16వ తేదీ నుండి జరగనున్న సందర్భంగా జాతీయ రహదారి 65 పై సూర్యాపేట జిల్లా పోలీస్ వాహనాల మళ్ళింపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ రహదారిపై వాహనాల మళ్లింపు, జాతరకు వచ్చే వాహనాల పార్కింగ్ స్థలాలకు సంబంధించి రూట్ మ్యాప్‌లను సిద్ధం చేయడం జరిగిందన్నారు. జాతర సందర్భంగా రోజు మూడు విడతల్లో 24 గంటలు పోలీసు బందోబస్తు నిర్వర్తిస్తారని తెలిపారు. ప్రజలు, భక్తులు, వాహనదారులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. ఈనెల 16 తెల్లవారు జాము నుండి జాతీయ రహదారి 65పై వాహనాల మళ్ళింపు ఆంక్షలు ఉంటాయని వాహనదారులు గమనించాలని సూచించారు.

**జాతీయ రహదారి 65 పై ముఖ్యమైన మళ్ళింపు.....**

మళ్ళింపు (1) నార్కట్‌పల్లి వద్ద :- హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్ళు వాహనాలను నార్కట్‌పల్లి వద్ద మళ్లించి నల్గొండ

మిగతా 2లో

సూర్య



# పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడిగా కర్నాటి గణేష్

## పలువురు శుభాకాంక్షలు, సన్మానాలు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : పద్మ శాలి సంఘం చింతపల్లి మం డల అధ్యక్షుడుగా కర్నాటి గణేష్‌ను సంఘం పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దాశపత్రి గోవ ర్ధన్, కార్యదర్శిగా నామని శ్రీనివాస్, కోశాధికారిగా గంజి శ్రీనివాస్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గానికి చెందిన సంఘం నాయకులు శుభాకాం క్షలు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం నాయకులు చిట్టిప్రోలు వెంకటేశ్వర్లు, మునగపాటి సత్యనారాయణ, పున్న సత్తయ్య, సుగుణ, సాగర్, సంఘం నాయకులు రావిరాల సీనయ్య, గడ్డం అంజనేయులు, పున్న సత్తయ్య, జెల్లా జగదీష్, దువ్వ శ్రీనివాస్, కుక్కుడాల వినీత్, మారేపల్లి ముత్యాలు, పున్న. నరసింహ, మునగపాటి సుధాకర్, మునగపాటి. శ్రీనివాస్, మునగపాటి. పురుషోత్తం, అంకం శ్రీకాంత్, అంకం. శీను, గంజి .శ్రీను, వనం. గోపి, చెరుకు .రమేష్, మునగపాటి. వెంకట్ నర్సు తదితరులు ఉన్నారు. చింతపల్లి మండలానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీకి పాలాభిషేకం చేశారు. పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కుల గణన చారిత్రాత్మక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సర్వేలో 97% ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకున్నారు. ఓటర్ల జాబితా ఆధారంగా సర్వే లెక్కలు సరిగా లేవనడం సరైనది కాదని ఓటర్ లిస్ట్ కి సర్వే లెక్కలకు తేడా ఉంటుందని ఎందుకంటే ఒక్కో వ్యక్తి రెండు మూడు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్నారని ఓటర్ లిస్టు ఆధార్ కార్డుకి అనుసంధానం చేస్తే కరెక్ట్ గా లెక్కలు వచ్చే అన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే సర్వే లెక్కలు తప్పులు అని విమర్శలు చేయడం సబబు కాదన్నారు. ప్రభుత్వం చేసిన కృషిని ఏ పార్టీ వారైనా అభినందించాలన్నారు. రాజకీయాల్లో నైతిక విలువలు పాటించాలని, అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడడం మంచిది కాదన్నారు. 3 లక్షల కుటుంబాలు సర్వే అధికారులకు వివరాలు ఇవ్వలేదని వారు కూడా ఇప్పుడు వివరాలు ఇవ్వవచ్చని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ఉన్నతాధికారులను, అధికారులను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డ్స్ కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తూనే ఉన్నారని ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుత ప్రభుత్వం రేషన్ కార్డ్సని ఇస్తుందన్నారు. అదేవిధంగా బిపిఎల్, ఐపీఎల్ కార్డ్స్ ఇవ్వాలని తాను ముఖ్యమంత్రికి లేఖ రాశాను అని దీనికి సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. నిన్నటి వరకు రెండు ఎకరాల వరకు రైతు భరోసాను సర్కార్ అందించిందని ఎకరాకు 6000 చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసిందని, అదేవిధంగా సేద్యం చేసే భూములన్నిటికి కూడా రైతు భరోసా పథకాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. పార్టీలు మారిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు ప్రకటనపై తాను మాట్లాడనని రాజకీయాలకు తనకు సంబంధం లేదన్నారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఎవరు మాట్లాడిన అది తప్పే అని బీసీలు, అగ్రకులాల మధ్య విద్వేషాలు పెంచే విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదన్నారు. మదర్ డైరీ ఆస్తుల అమ్మడం మంచిది కాదని ఆస్తి అమ్మడమే పరిష్కారం కాదని సమస్తను కూడా కాపాడుకోవాలని హితవు పలికారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారుల ది కీలకపాత్ర

(మొదటిపేజీ తరువాయి)

రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది నేరుగా ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో పని చేస్తుంటారని, అందువల్ల పూర్తి అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు, నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండే ఉద్యోగులందరూ రాష్ట్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వం జారీ చేసే ప్రవర్తనా నియమావళి పరిధిలో ఉంటారని, వీటన్నిటిని తూ.చా తప్పకుండా పాటించి జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని చెప్పారు. నామినేషన్లు పరిశీలన, ఉపసంహరణ తోపాటు, అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి తప్పులు చేయవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే ఎన్నికల అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని ఆమె చెప్పారు. అంతకుముందు జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల విషయమై 66 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, రిటర్నింగ్ అధికారులు హ్యాండ్బ్యాక్‌ను బాగా చదువుకోవాలని, రిటర్నింగ్ అధికారులు చేయాల్సిన విధులపై చెక్ లిస్టును జాగ్రత్తగా పరిశీలించాలని, ఎన్నికల సామాగ్రి మొదలుకొని అన్ని విషయాల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి నామినేషన్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, మాస్టర్ ట్రైనర్ బాలు, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పెద్దగట్టు జాతర సందర్భంగా వాహనాల మళ్ళింపుకు రూట్ మ్యాప్

(మొదటిపేజీ తరువాయి)

వైపుగా మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ మీదుగా విజయవాడకు పంపడం జరుగుతుంది.

**మళ్ళింపు (2) కోదాడ వద్ద :** విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళే వాహనాలను, కోదాడ వద్ద మళ్లించి హుజూర్‌నగర్, నేరేడుచర్ల, మిర్యాలగూడ, నల్గొండ, నార్కట్‌పల్లి మీదుగా హైద్రాబాద్ మళ్ళించడం జరుగుతుంది.

**మళ్ళింపు (3) :** హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్ళే వాహనాలను టేకుమట్ల వద్ద జాతీయ రహదారి 365బిబి మీదుగా వెళ్ళాలి.

**సూర్యాపేట - కోదాడ వెళ్ళే వాహనాల మళ్ళింపు :** కోదాడ, మునగాల, గుంపుల మీదుగా సూర్యాపేట పట్టణానికి వచ్చే ఆర్‌టిసి బస్సులు, ఇతర చిన్న ప్రజా రవాణా వాహనాలు ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ నుండి బీబీగూడెం వద్ద నుండి సూర్యాపేట పట్టణానికి పంపడం జరుగుతుంది. సూర్యాపేట పట్టణం నుండి కోదాడ వెళ్ళే ఆర్టీసి బస్సులు, ప్రజా రవాణా వాహనాలు కుడకుడ గ్రామం మీదుగా ఐలాపురం వద్ద ఖమ్మం జాతీయ రహదారి మీదుగా రాఘవాపురం స్టేజీ నుండి నామవరం గ్రామం మీదుగా జాతీయ రహదారి 65 పై గుంజలూరు స్టేజీ వరకు మళ్లించి కోదాడ, విజయవాడ వైపుకు పంపించడం జరుగుతుంది. జాతరకు వచ్చు భక్తుల వాహనాల పార్కింగ్ నిమిత్తం పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం జరిగింది.

మొదటి పార్కింగ్ ప్రదేశం :- సూర్యాపేట మీదుగా జాతరకు వచ్చే భక్తుల వాహనాలను ఎన్‌హెచ్ 65 మీద గల హెచ్‌పి పెట్రోల్‌బంక్ నుండి రాంకోటి తండాకు వెల్లు మార్గంలో వాహనాల పార్కింగ్‌కు ద్విచక్రవాహనాలను, కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల కోసం పార్కింగ్ స్థలం ఏర్పాటు.

రెండవ పార్కింగ్ ప్రదేశం :- గరిడేపల్లి, పెన్‌పహాడ్ వైపుగా జాతరకు వచ్చే భక్తుల వాహనాలను కలెక్టర్ పాత కార్యాలయం వెనుక గల స్థలంలో భారీ పార్కింగ్ స్థలం ఏర్పాటు.

మూడవ పార్కింగ్ ప్రదేశం :- కోదాడ, మునగాల, గుంపుల వైపుగా జాతరకు వచ్చే భక్తుల వాహనాలను ఖాసీంపేట గ్రామం వెల్లు మార్గంలో పార్కింగ్ స్థలం ఏర్పాటు

నాలుగోవ పార్కింగ్ ప్రదేశం :- మోతె, చివ్వెంల మీదుగా జాతరకు వచ్చే భక్తుల వాహనాలను చివ్వెంల మీదుగా మళ్లించి మున్యానాయక్ తండ వద్ద (గుట్టకు వెనకాల) పార్కింగ్ స్థలం కేటాయించడం జరిగింది.

# విష్ణు పుష్కర్ణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం పురోహితులు భార్గవాచార్యులు, అర్చకులు వినయ్ కుమారాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

# రామరాజ్యం పేరుతో ఉన్న సంస్థను నిషేధించాలి

## దేవరకొండ నర్సింహ చారి




భువనగిరి, మేజర్‌న్యూస్ : చిలుకురు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ రంగ రాజన్ పై దాడి చేసిన ఘటన ఖండిస్తూ జిల్లా సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రామరాజ్యం అనే పేరుతో వీరరాఘవరెడ్డి సంస్థను ఏర్పాటు చేసి, అ సంస్థ పేరుతో చాలా మందిని బెదిరింపులకు గురి చేస్తు అనేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డ వారు శ్రీ రంగరాజన్ పై కిరాతకంగా భౌతిక దాడులు చేయటం సిగ్గు చేటని అని, అటువంటి వారిపై కఠిన చర్యలు చేపట్టి రామరాజ్యం అనే సంస్థను నిషేధం విధించి అ సంస్థలో ఉన్న ఖమ్మం నిజామాబాద్‌కు సంబంధించిన అందరినీ అరెస్టు చేసి చట్ట బద్ధ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. దేవరకొండ నర్సింహ చారి మాట్లాడుతూ దాడి జరిగిన విషయాన్ని తెలుసుకొని కఠిన చర్యలు చేపట్టాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ నేత కెటిఆర్ పరామర్శించి ధైర్యం చెప్పినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ కఠిన శిక్ష అమలుకు అవసరమైతే క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి దుండగులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కప్పగంతుల నాగరాజు శర్మ, ఉత్సవ సమితి అధ్యక్షులు రత్న పురం శ్రీశైలం, సోమేశ్వరాలయం చైర్మెన్ కొల్లూరి రాజు, మాజీ చైర్మెన్ తాడెం రాజశేఖర్, మచ్చ నర్సింహ గౌడ్, సత్యనారాయణ చారి భీష్మ పంతులు మనీ పంతులు కా లేర్ లక్ష్మణ్ శివ మురళి అశోక్ గౌడ్ అయిలయ్య ఆంజనేయులు, చారి, రాజు, ప్రేమ్, రవిలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికారులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రామన్నపేట మండల పరిధిలోని జనంపల్లి గ్రామం వద్ద ఉన్న గురుకుల పాఠశాలలో సానిటేషన్ మరియు హెల్త్ క్యాంపు నిర్వహించినారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థులు సంతోషం వ్యక్తపరుస్తూ జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినిలకు మెడికల్ క్యాంపు నిర్వహించి అవసరం అయిన మందులను అందించినారు. ఇటీవల జిల్లా కలెక్టర్ గురుకులం పాఠశాలను తనిఖీ చేసిన సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు శానిటేషన్ మెడికల్ గ్రామ్ నిర్వహించడం జరిగింది.



# ఎంపిటీసీ,జడ్‌పిటిసి పోలింగ్‌స్టేషన్ల ప్రచురణ



నేరేడుచర్ల,మేజర్ న్యూస్ః స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిటిసి, జడ్‌పిటిసి ముసాయిదా పోలీంగ్ స్టేషన్లకు సంబంధించి కార్యాలయంలో ప్రచురుణ చేశారు. కార్యక్రమంలో సహాయ జిల్లా ఎన్నికల అధికారి, ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి, మండల పంచాయతీ అధికారి హరిసింగ్, సూపరిండెంట్ విజయనిర్మల, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ, ఈ పంచాయతీ ఆపరేటర్ కోటేశ్వరరావు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నక్క రమాదేవి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన నక్క రమాదేవిని నియమిస్తూ సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ మంగళవారం సూర్యాపేటలో నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు పేద మహిళలకు అందేలా కృషి చేస్తానన్నారు. తన నియమానికి కృషి చేసిన రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి, నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,మాజీ వైస్ చైర్మన్ అలక సరిత, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# మధ్య తరగతి ప్రజల పై ఆర్టీసీ బాదుడు

## – బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేష్‌బాబు



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నేరేడుచర్ల – మిర్యాలగూడ మధ్యన 14 కిలోమీటర్ల దూరం ప్రయాణానికి పల్లెవెలుగు బస్సు టికెట్ రూ.40లు వసూలు చేయడం అన్యాయమని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళశారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేరేడుచర్ల నుండి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోదాడకు రూ.40లు టికెట్ వసూలు చేస్తున్న అదే ఆర్టీసీ నేరేడుచర్ల నుండి మిర్యాలగూడకు 14 కిలోమీటర్ల దూరానికి రూ.40లు వసూలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్టీసీ మధ్యతరగతి ప్రజలను దోచుకుంటుందన్నారు. గతంలో మూసిపై వంతెన నిర్మించిన సమయాన టోల్‌గేట్ ఏర్పాటు చేసి పదిరూపాయలు అదనంగా వసూలు చేశారని,దాని కాలపరిమితి అయి పోయింది.నేడు రోడ్డు విస్తరణలో అదే ప్రాంతంలో మరో టోల్‌గేట్ ఏర్పాటు చేసి అదనంగా వసూలు చేస్తున్నారని విమర్శించారు.అధికారులు పరిశీలించి పదిరూపాయలు తగ్గించాలని కోరారు. గతంలో మాదిరిగా టోల్‌గేట్‌కు 20 కిలోమీటర్ల దూరంలో నివసిస్తున్న ప్రజల వాహనాలకు ఎటువంటి టోల్‌ఫీజ్ వసూలు చేయకూడదన్నారు.

# అర్చకుడు రంగరాజన్‌పై దాడి హేయమైన చర్య

## – అర్చక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఫణికుమార్‌శర్మ



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః నిత్యం దైవసేలో సర్వేజనా సుఖినోభవంతు అని ఆశ్వీర దించే అర్చకులపై జరిగే దాడిని ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నంభోట్ల ఫణికుమార్‌శర్మ ఖండించారు. నిత్యం చిలుకూరు బాలాజీ దేవాలయంలో ప్రధాన అర్చకుడిగా సేవలందిస్తూ అర్చకుల సంక్షేమం కోసం,హిందూ ధర్మం, సంస్కృతి సాంప్రదాయాలు, ఆధ్మాతికతను పెంపొందించేందుకు కృషి చేస్తున్న రంగరాజన్‌పై దాడి చేయడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నింది తులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సీపీఎం మాజీ సర్పంచ్ మృతి

## పలవురు నాయకులు సంతాపం..



కనగల్,మేజర్‌న్యూస్ః మండలంలోని ధర్వేశిపురం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ జినుకుంట్ల లింగయ్య(80)అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు.సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహ్మరెడ్డి,కనగల్,తిప్పర్తి మాజీ జడ్పీటీసీలు నర్సింగు శ్రీనివాస్‌గౌడ్,తండు సైదులు గౌడ్,మాజీ ఎంపీపీ కరీంపాష,ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి,ఆర్టీఏ సభ్యులు రాజారెడ్డి,నాయకులు భారతి వెంకటేశం,ఐతగోని యాదయ్యగౌడ్,దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, కడారి కృష్ణయ్య,బిచ్చాల శ్రీనూ,జినుకుంట్ల సోమయ్య,ముత్తయ్య, అంజయ్య, బ్రహ్మయ్య,సంజీవ,జానయ్య,తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ కళ్యాణం

కనగల్,మేజర్‌న్యూస్ః మండలంలోని పగడిమర్రి గ్రామంలో శ్రీశ్రీశ్రీ బ్రహ్మేంద్రస్వామి బ్రమ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీశ్రీశ్రీ జమద గ్ని రేణుక ఎల్లమ్మ వారి కళ్యాణంను ఘనంగా నిర్వహించారు.అంతక ముందు విఘ్నేశ్వర పూజ, కళ్యాణం అనంతరం బోనాలు,మంగళనీరాజనమంత్ర పుష్పములు, సాయంత్రం అర్చనలు,నిత్యపూజలు జరిపారు.కమిటి సభ్యులు పుస్తే మెట్టలు, తలంబ్రాలు, వడిబియ్యం సమర్పించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గోలి నర్సిరెడ్డి, జగాల్‌రెడ్డి,ఇడుకుళ్ళ రవీందర్,కృష్ణావేణి కృష్ణారెడ్డి,సింగం సత్తయ్యనాగవల్లి సైదులు,సుంకిరెడ్డి కేశవరెడ్డి,సుంకిరెడ్డి నర్సిరెడ్డి,కోట్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# కనగల్ పోలీస్ సిబ్బందికి రివార్డులు

కనగల్,మేజర్‌న్యూస్ః కనగల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కోర్టు కానిస్టబులు పోగుల శేఖర్,వై.నాగేష్,మహిళ కానిస్టబుల్ బేబి శాలినికి జిల్లా ఎస్పీ శరచంద్ర పవార్ రివార్డులను మంగళవారం తన కార్యలయంలో అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చినమాదారం జంటహత్య కేసులో విచారణ చేపట్టి నిందుతులకు జీవిత ఖైది పడినందుకు శేఖర్‌కు,పర్వతగిరి గ్రామ శివారులో మహిళ హత్య కేసులో నాగేష్‌కు,బేబిశాలినికి జాతీయ పోలీసు క్రీడలకు ఎంపీకైనందుకుగాను రివార్డులను అందజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ విష్ణుమూర్తి,సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నందు సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా పోస్టర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెఫర్ ఇంటర్‌నెట్‌డే అనేది ఆన్‌లైన్ భద్రత, డిజిటల్ సంరక్షణ ప్రాధాన్యతను ప్రజలకి అవగాహన కల్పించటానికి చేపడుతున్న కార్యక్రమం అని అన్నారు. ఆధార్, పాన్ లేదా బ్యాంక్ వివరాలకు సంబంధించిన ఓటిపిని ఎవరైనా ఫోన్‌లో అడిగితే చెప్పవద్దన్నారు. డబ్బులు చెల్లించేటప్పుడు క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి చెల్లించాలని, ఆన్‌లైన్‌లో ఎవరితో వ్యక్తిగత సమాచారం పంచుకోరాదని, తెలియని వారు ఏమైనా ఆన్‌లైన్ లింక్‌లు పంపితే వాటిని వెంటనే తొలగించాలని, ఆన్‌లైన్‌లో తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ ఆదాయం వస్తుందనే ఆఫర్లను నమ్మవద్దని సూచించారు. సైబర్ నేరాల వళ్ళ ఎవరికైనా సమస్య ఏర్పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్‌చేసి ఫిర్యాదు చేయాలని తదుపరి అధికారులు సమస్యని పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. సైబర్ హైజీన్ అనేది వ్యక్తులు తమ ఫోన్, కంప్యూటర్ తదితర పరికరాలలో వ్యక్తిగత సమాచారాన్ని హ్యాకింగ్, మాల్వేర్ వంటి వాటి నుండి సంరక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరింటిండెంట్‌లు శ్రీనివాసరాజు, పద్మారావు, యల్‌డియం బాపూజీ, ఈడియం గఫార్, ఎన్ఐసి సిబ్బంది అర్షద్, లావణ్య, విజయ్ పాల్గొన్నారు.

# ప్రేమించడం లేదని యువతిపై హత్యాయత్నం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ప్రేమించడం లేదని యువతిపై ఓ యువకుడు హత్యాయత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా మోటామర్రి గ్రామానికి చెందిన యువతి గత మూడు నెలలుగా పట్టణంలోని తన మేనమామ ఇంటి వద్ద ఉంటూ కోదాడ రోడ్డులో గల దీపెన్ ఏఐ ఆఫీస్ కార్యాలయం నందు ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా, గతంలో పరిచయం తన గ్రామానికి చెందిన సుందర్ ప్రమోద్‌కుమార్ అనే యువ కుడు ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం సమయంలో యువతికి ఫోన్ చేసి మాట్లాడాలని రమ్మని కోరడంతో ఆమె బయటకు రాగా తనను ఎందుకు ప్రేమించడం లేదని, ఆమెతో గొడవపడి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్‌లో ఉన్న పెట్రోల్ ఆమెపై చల్లి చంపడానికి ప్రయత్నించాడని యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

## ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ



చండూర్, మేజర్‌న్యూస్ : అంగన్వాడిలో గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని గట్టుప్పల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు. మంగళవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఒకటి, రెండు, మూడు, అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్‌లో మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని, పిల్లల హాజర్ శాతాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం విద్యార్థులకు, గర్భిణీలకు అందించే ఆహారాన్ని పరిశీలించారు.

# మానవత్వం చాటుకున్న పులి రాజు గౌడ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిధిలోని నరసర్లపల్లి, వింజమూర్‌కి చెందిన ఇద్దరు చిన్నారులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు బాదేపల్లి పులి రాజు గౌడ్ స్వయంగా హైదరాబాదులోని ఆస్పత్రికి తీసుకెళ్లి, తను స్వయంగా దగ్గరుండి వారికి పరీక్ష చేయించారు. ఈ విషయం పలువురికి తెలియడంతో వారిని అభినందిం చారు. గతంలో కూడా సేవా కార్యక్రమాలు తరచుగా చేస్తూ ఉంటారు. పలువురి మన్ననలు పొందుతున్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్) 2వ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుగుణ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు, గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఆమె సూచించారు అదేవిధంగా వీటి సెక్టార్ పరిధిలోనీ అంగన్వాడి సెంటర్లు సమయ పాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బాదేపల్లి. స్వప్న, ఆయా బక్కమ్మ తల్లులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీ "బలిదాన్ దివస్"

## చిత్రపటానికి ఘన నివాళి



చండూర్, మేజర్‌న్యూస్ : జనసంఘ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, బిజెపి సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీ "బలిదాన్ దివస్" సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ క్రమశిక్షణ సమయపాలన కలిగిన నేతగా పార్టీ అభివృద్ధి కోసం పటిష్ట పునాదులు వేసి, దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులు దీన్ దయాళ్ జీ అని వారిని స్మరించుకున్నారు. ఏకాత్మమాతవతా వాదంతోనే మానవజన్మ పరిపూర్ణమవుతుందని, చిట్టచివరి పంక్తిలో కూర్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలితాలు అందించినప్పుడే దేశం పురోగతి సాధించినట్లన్న దీన్ దయాళ్ జీ మాటలు స్ఫూర్తి దాయకమన్నారు. అంత్యోదయ స్ఫూర్తితో దీన్ దయాళ్ జీ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరెకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి అన్నెపర్తి యాదగిరి, యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సోమ శంకర్, సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు బోడ ఆంజనేయులు, చిట్టిప్రోలు వెంకటేశం, తోకల రవీందర్, బొబ్బల శివ, భూతరాజు స్వామి, గండు శ్రీకాంత్, గన్నవరం నాగరాజు, యువమోర్చ అధ్యక్షులు దోటి శివ, వేముల పవన్, మంచుకొండ సాగర్, సంగెపు సాయి, తరికంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లను పరిశీలన చేసిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్



చివ్వెంల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోనే 2వ అతిపెద్ద జాతర అయిన శ్రీలింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతర సందర్భంగా దురాజుపల్లి నందు గుట్ట క్రింద పురపాలక సంఘము, సూర్యాపేట ఆధ్వర్యంలో రూ. 167.30 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేయడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ బోళ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గుట్ట ప్రాంతంలో జరుగుచున్న జంగిల్ క్లియరెన్స్, బారికేడింగ్, లైటింగ్, బాత్రూమ్స్ రిపేర్లు, కోనేరు పెయింటింగ్ రిపేర్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, రోడ్లపై గుంతలు పూడ్చుట, ప్యాచ్‌వర్క్స్ పనులను పరిశీలించి నాణ్యతతో పనులను చేసి త్వరతగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. బాతురూమ్స్, నీటి సంపుల వద్ద నీరు రోడ్ల మీదకు నీరు రాకుండా సంపులు ఎత్తుపెంచాలని, మురికినీరు వెళ్ళుటకు పైపులైన్లు వేయాలని ఇంజనీర్లకు సూచించారు. గుట్టచుట్టూ పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ యం కిరణ్, డిఇ సత్యారావు, శానటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఇ తిరుమలయ్య, రాజిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ యండి గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఇండ్ల మనోజ్ కుమార్, సురేష్, శివప్రసాద్ పాల్గొన్నారు.

# జడ్పిటిసి, ఎంపిటిసి పోలింగ్ స్టేషన్‌ల ముసాయిదా విడుదల



మునగాల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జడ్పిటిసి, ఎంపిటిసిల పోలింగ్ స్టేషన్‌ల ముసాయిదాను మండల పరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్ విజయ్ కుమార్ మంగళవారం విడుదల చేశాడు. మునగాల మండలంలోని మొత్తం పోలింగ్ స్టేషన్లో 67 ఉన్నాయని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు పై నేటి నుండి 13వ తేదీ వరకు ఏమైనా అభ్యంతరాలు, సూచనలు ఏమైనా ఉన్నట్లయితే లిఖిత పూర్వకంగా తెలియజేయాలన్నారు. ఈ నెల 13న మండలంలోని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, కార్యదర్శులకు సమావేశము నిర్వహిస్తున్నామన్నారు 14న కలెక్టర్ ఆమోదంతో అభ్యంతరాలను పరిష్కరించి 15వ తేదీన ఫైనల్ ముసాయిదాను ప్రచురిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి. యాషీర్, కిరణ్ కుమార్, కమల్ సుల్తానా, శైలజ, రమేష్ పాల్గొన్నారు.

# మతితప్పి మాట్లాడుతున్న కేటీఆర్ ?

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి

## ఎమ్మెల్యే మందుల సామెల్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని కేటీఆర్ మతి తప్పి మాట్లాడుతున్నారని, తెలివి తక్కువ మాటలు మానుకోవాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. మంగళవారం సాయంత్రం మోత్కూర్ మున్సి పల్ కేంద్రంతోపాటు, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొడంగల్ సభలో కేటీఆర్ ఆగమాగం అవుతూ స్థాయిని మించిన మాటలు మాట్లాడారని, గుర్తింపు కోసం ఆరాటపడుతున్నారని అన్నారు. కవిత తోనే క్రేజీవాల్ ఓడిపోయారని అన్నా రు. కెసిఆర్‌ను కలిసిన ప్రతి ఒక్కరు ఓడిపోతున్నారని విమర్శించారు. తెలంగాణ ఆస్తిత్వం కోసం, నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ప్రజలు, అమరుల ఆకాంక్ష మేరకు టిఆర్ఎస్ పార్టీ ఉద్భవిస్తే ఆ పార్టీని వాడుకుని తొమ్మిది నర సంవత్సరాలు రాజ్యమేలి సంపద మొత్తం దోచుకున్నారని ఆరోపించారు. కెసిఆర్ కుటుంబం కోసమే బిఆర్ఎస్‌గా పేరు మార్చుకున్నారని అన్నారు. 19 మంది జడ్జీల ఫోన్ ట్యాపరింగుతో పాటు పలువురి ట్యాపరింగులతో నీచమైన పరిపాలన కొనసా గించారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా కొట్టుకుపోతుం దన్నారు. 140 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ భారతదేశ అభివృద్ధి కోసం, సామాజిక న్యాయం కోసం పనిచేసే పార్టీ అని, వ్యక్తులు మారిన పార్టీ నిరంతరంగా కొనసాగు తుందన్నారు. పోడు భూముల విషయంలో దుశ్శాసనపర్వం చేసిన బిఆర్ఎస్ పార్టీ దళితుల కోసం ఎంతవరకు పోరాడుతుందన్నారు. ఏబిసిడి వర్గీకరణ చేస్తే కృతజ్ఞత తెలిపే ఇంకిత జ్ఞానం, బీసీ కులగణన చేస్తే మాట్లాడే నైతిక బాధ్యత లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచు, వార్డు సభ్యుల పోటీల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. వారిని గెలిపించే బాధ్యత తనకు అప్పగించినట్లు చెప్పారు. అన్ని గ్రామాల, వార్డుల నివేదికలను తీసుకున్నట్లు సమస్యలను, ఇబ్బందులను తెలుసుకున్నట్లు, వాటిని త్వరలో పరిష్కారమయ్యే విధంగా చూస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడిఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పై స్థాయిని మర్చి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కంచర్ల యాదగిరి రెడ్డి, డాక్టర్ జి లక్ష్మీ నర్సింహారెడ్డి, ఏ అవిలుమల్లు, సింగిల్ విండో చైర్మన్ పి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జి రామచంద్రు గౌడ్, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, నాయకులు బొడ్డుపల్లి మైసయ్య, బయ్యని రాజు, పురుగుల వెంకన్న, కె.నాగార్జున రెడ్డి, సురేష్, మత్స్య గిరి, అంజయ్య, బాలరాజు, స్వామిరాయుడు, ఆనందమ్మ, ప్రమీళ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన మండల అధ్యక్షుడు





మోతే, మేజర్‌న్యూస్ : మండలం కీలుకాని నగర్‌లో కీ.శే. కీలుకాని సోమయ్య 12వ వర్ధంతి సంతాప సభలో పాల్గొని నివాళులు అర్పించిన అనంతరం వర్ధంతి సందర్భంగా సోమయ్య గారి జ్ఞాపకార్థంగా జిల్లా నాట్య మండలి కళాకారులకు డ్రెస్ లు పంపిణి చేసిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి గారు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధి లోని ఎర్రపహాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్ష ఫ్యాడ్లను, పెన్నులను, పెన్సిళ్లను, స్కేల్లను నూతనకల్ మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డిల సహకారంతో మంగళవారం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని, మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామా నికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, సభ్యులు మూడ్ మోహన్ నాయక్, మరికంటి అశోక్, వినోద్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బొందుగుల నర్సింహారెడ్డికి ఘన నివాళి

రాజపేట, మేజర్‌న్యూస్ : మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, దివంగత బొందుగుల నర్సింహారెడ్డి వర్ధంతి సందర్భంగా రాజపేట మండలం బొందుగుల గ్రామంలో మంగళవారం వారి కుటుంబ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.



# జాల్ తండాలోని ఎస్సారెస్పీ కాల్వకు మరవత్తులు





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని జాల్ తండా గ్రామపంచాయ తీలోని ఎస్సారెస్పీ 19 ఎల్ కాలువకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యం లో మంగళవారం మరమ్మత్తులు చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్, రాజు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు కొరివి గంగయ్య యాదవ్, దేవరకొండ సాయి, మాజీ ఉపసర్పంచ్ గుగులోతు మంగ్యా నాయక్, నీమా, వీరన్న, గుగులోతు రవి, కీమా, బాల్ సింగ్, దామోదర్ నాయక్, సదార్ నాయక్, మదార్ నాయక్, మహేష్, వీరన్న, లింగప్ప నాయక్, మాన్సింగ్, లక్ష్మ,రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# నెర్రెలు బారుతున్న పొలాలు

### - బోరు బావుల్లో అడుగంటిన భూగర్భ జలాలు

### - అప్పుల పాలవుతున్న రైతులు



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలంలో నీళ్లు లేక వరిచేలు ఎండిపోతు న్నాయి. పంటలకు పెట్టిన వేల రూపాయల పెట్టుబడులు కళ్ళముందే ఆవిరవు తుంటే రైతు కన్నీటి పర్వతం అవుతున్నాడు. చెరువుల్లో నీరు లేకపోవడంతో భూగ ర్భ జలాలు అడుగంటిపోయి. బోర్లు బావులు ఎండిపోయాయి పంట చేతికొచ్చే అవకాశం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజపేట మండలంలో సుమారు 14 వేల ఎకరాలకు పైగా వరిసాగు చేశారు.వరి చేను పొట్టదశకు సమీపి స్తున్న తరుణంలో భూగర్భ జలాలు క్రమేపి తగ్గిపోయి. మండలంలోని రాజపేట, పాముకుంట, సింగారం, జాల, కుర్రారం, నెమిల, దూది వెంకటాపురం, నరసా పురం గ్రామాల్లో రైతులు బోర్లు, బావుల కింద కొద్దో గొప్ప వరి సాగు చేశారు, రాజపేట మండలానికి కాళేశ్వరం 15వ ప్యాకేజీ ద్వారా సాగునీరు ఇచ్చి గొలుసు కట్టు చెరువులు నింపుతామని గతంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. దీంతో రైతులు నీరు విడుదల చేయలేక పోతారా, పంట చేతికి రాకుండా పోతుందా అన్న ఆశతో సాగు చేసిన రైతులు ఇప్పుడు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

***మల్లన్న సాగర్ ద్వారా సాగునీరు అందించాలి***

నేను 3 ఎకరాలు వరి సాగు చేశాను. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోరు వట్టిపోయి పొలంపారడం లేదు. పోలమంత నెర్రెలు వారిపోయింది. ప్రభుత్వం నుంచి పంట పెట్టుబడి డబ్బులు అందకపోవడంతో అప్పులు చేసి వరి సాగు చేసిన ఇప్పుడు నీళ్లు లేక పంట ఎండిపోతోంది అప్పులపాలు కాక తప్పదు.

# గురువయ్య ఆశయ సాధనకు ప్రజాపోరాటాలు చేస్తాం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః కామ్రేడ్ ధనియాకుల గురువయ్య ఆశయ సాధన కోసం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ధనియాకుల గురువయ్య 25వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి తుంగతుర్తి, సూర్యాపేట డివిజన్ కార్యదర్శిగా పనిచేస్తూ నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తూ, ఉద్యమిస్తూ సిపిఎం బలోపేతం కొరకు నిర్విరామంగా కృషి చేస్తున్న గురువయ్యను ప్రత్యర్థి వర్గీయులు సూర్యాపేట పట్టణంలో 1999 ఫిబ్రవరి 11వ తేదీన కత్తులు, గొడ్డలతో దారుణంగా చంపారని తెలిపారు. గురువయ్య ఉంటే మనుగడ సాధించలేమని చేసిన కుట్రలో ఇదొక భాగమన్నారు. హత్యా రాజకీయాలు చేసిన వారు సమాజంలో ఎవరు మనుగడ సాధించలేకపోయారన్న వాస్తవలను ఆయన గుర్తు చేశారు. కామ్రేడ్ గురవయ్య ఉమ్మడి డివిజన్‌లో ఉన్న ప్రత్యర్థుల దాడులను దౌర్జన్యాలను హత్యారాజకీయాలను ఎదురొడ్డి నిలిచి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నా చరిత్ర గురువయ్యకు ఉందన్నారు. పెత్తందారులకు వ్యతిరేకంగా సమ సమాజ స్థాపన కొరకు తన జీవితాంతం మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతాన్ని నీతి నిజాయితీతో ఆచరిస్తూ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచాడన్నారు. ఆయన నిర్మించిన ఉద్యమ బాటలో ఇప్పటికే నేటి యువత గురువయ్యను ఆదర్శంగా తీసుకొని సిపిఎం ప్రజా ఉద్యమా ల్లో కొనసాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటి సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు రణపంగ కృష్ణ, సీనియర్ జర్నలిస్టు ధనియాకుల వెంకటేశ్వర్లు, మండల కమిటి సభ్యులు ఐతబోయిన సత్యం, ఇరుగు రమేష్, నెమ్మాది పీరయ్య, నెమ్మాది లక్ష్మమ్మ, ధనియాకుల శ్రీను, బుచ్చిరాములు, ముత్తయ్య, రాములు, గోపాలదాస్ శ్రీరాములు, ముదిగొండ వీరస్వామి, అన్నారం మాజీ సర్పంచ్ మీసాల లచ్చయ్య, నకిరేకంటి నర్సయ్య, నాగరాజు, సత్యం, నాగార్జున, రామ్మూర్తి, శ్రీరాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట మండల ప్రత్యేక అధికారిగా శాంతి నిర్మల

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల నూతన ప్రత్యేక అధికారిగా మంగళ వారం యాదగిరిగుట్ట వ్యవసాయ శాఖ ఏడిఏ శాంతి నిర్మల నియమితులయ్యారు. ఇక్కడ ప్రత్యేక అధికారిగా పని చేసిన జి.శ్యాంసుందర్ భువనగిరి మండల ప్రత్యేక అధికారిగా నియమించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# రామస్వామి గుట్ట మీదకు చేరుకున్న ఉత్సవమూర్తులు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ ఉత్సవాలలో భాగంగా మంగళవారం పట్టణంలోని దేవాలయం నుండి రాత్రి ఫణిగిరి రామస్వామి గుట్ట మీదకు మేళతాళాలతో ప్రత్యేకంగా అలంకరించి ఏర్పాటు చేసిన ట్రాక్టర్‌లో ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకవెళ్లారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# త్వరలోనే వనస్థలిపురం ఈస్ట్ కాలనీల వాసుల యు టర్న్ సమస్యకు పరిష్కారం

## కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃహయత్‌నగర్ డివిజన్ పరిధిలోని హై కోర్ట్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో వనస్థలిపురం ఈస్ట్ కాలనీస్ జాయింట్ యాక్షన్ కమిటి సభ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి హాజరై ఎల్బీనగర్ నుండి మల్కాపూర్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా హయత్‌నగర్ డివిజన్ ప్రజలకు గత కొంత కాలంగా యు టర్న్ సమస్య ఏర్పడుతుందని ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని మరి కొద్ది రోజుల్లోనే యు టర్న్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అదే విధంగా రోడ్డు విస్తరణ వల్ల జాతీయ రహదారికి ఆనుకొని అనేకమైన కాలనీలు ఉండడంతో రోడ్డు దాటడానికి ప్రజలకు ప్రమాదకరంగా మారిందని, డివిజన్‌లోని పలు చోట్ల జాతీయ రహదారిపై ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లకు కూడా ప్రతిపాదనలు పంపడం జరిగిందని, బైపాస్ రోడ్డు, కాలనీ ప్రధాన రోడ్డు మార్గాల కనెక్టివిటీకి కూడా అధికారులతో మాట్లాడినట్లు కార్పోరేటర్ తెలిపారు. వర్షాకాలంలో కమలానగర్ వాసుల వరద నీటి సమస్యను కూడా జోనల్ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లామని, వారే స్వయంగా సమస్యను పరిశీలించి త్వరలోనే నిదులు మంజూరు చేయడానికి సానుకూలంగా స్పందించారని తెలిపారు. బి.డి.ఎల్ కాలనీలో సిసి రోడ్ల రిస్టోరేషన్, శారదానగర్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణమునకు కూడా ఎస్టిమేషన్ రూపొందించబడిందని, జిహెచ్‌ఎమ్‌సిలో నిధుల కొరత వల్ల అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతుందన్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మెరుగైన పాలన అందించే విధంగా గత నాలుగు సంవత్సరాలుగా పని చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో కూడా నిత్యం ప్రజల మధ్య ఉంటూ డివిజన్‌లోని ప్రతి కాలనీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటి అధ్యక్షులు దీపావళి శ్రావణ్‌కుమార్, కార్యదర్శి గుత్తా లక్ష్మారెడ్డి, కోశాధికారి బదం శ్రీనివాస్, కె.ఎల్.ఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం పార్క్‌లలో పర్యటించిన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి

- పార్కులలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి
- హెచ్‌ఎమ్‌డిఎ పార్క్ అభివృద్ధికి 60 లక్షలు మంజూరు
- త్వరలో పనులు ప్రారంభమవుతాయన్న కార్పోరేటర్ రాగుల

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం పోలీస్‌స్టేషన్ బ్యాక్ సైడ్ ఉన్న హెచ్‌ఎమ్‌డిఎ పార్కును మంగళవారం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. పార్కు అభివృద్ధికి 60 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించామని, రెండు, మూడురోజులలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా కార్పోరేటర్ వాకర్స్‌కు తెలిపారు. పార్కులో సిసి కెమెరాలు, వాచ్‌మెన్ ఏర్పాటు, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా అభ్యుదయనగర్ కాలనీలోని పార్క్‌లో కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు కార్పోరేటర్ తెలిపారు. అక్కడ కూడా సిసి కెమెరాలు, టాయ్‌లెట్స్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎమ్‌డిఎ అధికారి రంజిత్, కాలనీల వాసులు సాయికిరణ్‌గౌడ్, రామ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, యోగా గురువు అల్లాడి పరమేశ్వర్, అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ వార్షికోత్సవం, జాతర వేడుకలకు ఆహ్వానం



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ దాసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి వారి 3వ వార్షికోత్సవం, జాతర వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్ ను ముఖ్య అతిథిగా విచ్చేయాలని దేవస్థాన కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బెంబడి బుచ్చిరెడ్డి, జంగం శివ పంతులు, అశోక్, వంశీ,బాబీ, రాజు, సూర్య చంద్ర రావు సూర్య రిపోర్టర్, గోపాల్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ వార్షికోత్సవ వేడుకలకు భూపతిరెడ్డికి ఆహ్వానం

దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ దాసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి వారి 3వ వార్షికోత్సవం వేడుకలు, జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మంగళవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బెంబడి బుచ్చిరెడ్డి, జంగం శివ పంతులు, అశోక్, వంశీ, బాబీ, రాజు, సూర్య చంద్ర రావు సూర్య రిపోర్టర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బంజారాల సమాజాభివృఎద్ధికి కృఎషి చేసిన సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం డబుల్ బెడ్ రూమ్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మూడవత్ గోపాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. బంజారా ఆరాధ్య దైవం శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి సందర్భంగా వారి ఆధ్వర్యంలో మహా భోగ్ బండార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బంజారా పూజారి ఎస్పీ నాయక్ మహారాజ్, పాండు నాయక్, తుకారం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప అవధాని




మహాదేవమణి శతకం శ్రీధరీయం సభలో ప్రసంగిస్తున్న సినీ కవి జొన్నవిత్తుల. ఈ వేడుక త్యాగరాయగానసభలో ఉపాసన సంస్థ నిర్వహించింది. గొప్ప అవధాని మహా దేవమణి అని జొన్నవిత్తుల కీర్తించారు: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండవల్సిన అవసరం ఎంతో ఉంది-డి.ఆర్.ఓ. వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిగారి సూచనల మేరకు జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం సురక్షిత ఇంటర్నెట్ దినోత్సంంను పురస్కరించుకుని "సైబర్ నేరాలు-సుక్షితమైన ఇంటర్నెట్ వినియోగం" అనే అంశంపై ఎన్.ఐ.సి. అధికారి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు,సిబ్బంది సైబర్ నేరాలు,సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. తదుపరి ఐ.టి. విభాగం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, వివిధ సెక్షనన్ల సూపరింటెండెంట్‌లు,సిబ్బంది ఐ.టి. టీమ్ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్ నేషనల్ మాస్టర్ ప్లేయర్స్ టేబుల్ టెన్నిస్ విజేతలకు డిప్యూటీ మేయర్ ఘన సన్మానం




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం, లాలాపేట్లో వెటరన్స్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ (వి టి టి ఏ) ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. జనవరి 2025లో ముంబైలోని అంధేరి వద్ద ఐఎంపిటిటిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ నేషనల్ మాస్టర్ ప్లేయర్స్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్లో విజయం సాధించి మెడల్స్ గెలుచుకున్న ప్లేయర్లను ఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, విజేత ప్లేయర్లకు అభినందనలు తెలియజేస్తూ, వారి కృఎషిని ప్రశంసించారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో దేశానికి పేరు తెచ్చిన ఈ విజేతలు మరింత ఉన్నత శిఖరాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్లేయర్ల కృఎషి, పట్టుదల యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.కార్యక్రమంలో పలువురు క్రీడా అభిమానులు, సంఘ సభ్యులు, మరియు ప్రముఖులు హాజరయ్యారు.

### కళ్యాణ లక్ష్మి దరఖాస్తు దారులను

# గెజిటెడ్ అధికారులు ఇబ్బంది పెట్టడడం సరికాదు



**సమాచార హక్కు సాధన సమితి జిల్లా కార్యదర్శి బోయ లింగ స్వామీ**

**గెజిటెడ్ సంతకం కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు**

మునుగోడు, మేజర్‌న్యూస్ : కళ్యాణ లక్ష్మి దరఖాస్తు దారులను సంతకం కోసం మునుగోడు మండలం గెజిటెడ్ అధికారులు ఇబ్బంది పెట్టడడం సరికాదని సమాచార హక్కు సాధన సమితి జిల్లా కార్యదర్శి బోయ లింగ స్వామీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపిల్లల కోసం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ పథకం అర్హులైన లబ్ధిదారుల పాలిట శాపంగా మారింది అని ఆయన అవేదన వ్యక్తం చేశారు.కొత్తగా వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులు మీ సేవలో దరఖాస్తు చేసుకొని తహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వడానికి వాళ్ళు చదువుకున్న సర్టిఫికెట్లు, మొదటి వివాహం అని దృవీకరించడానికి గెజిటెడ్ అధికారులు నిర్ధారించవలసి ఉన్నది. కానీ మునుగోడు మండలంలో గెజిటెడ్ అధికారులు సంతకాలు పెట్టకుండా ఒకరి మీద ఒకరు చెప్పి అర్హులను కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారని వాపోయారు.నేను పెట్టను అంటే నేను పెట్టను అని కళ్యాణ లక్ష్మి దరఖాస్తుదారులను ఇబ్బంది పెట్టడం పరిపాటిగా మారిందన్నారు. దీంతో లబ్ధిదారులు ఎక్కడికి వెళ్లాలో దిక్కు తోచని స్థితిలో పడుతున్నారన్నారు. ఇకనైనా జిల్లా, మండల అధికారులు స్పందించి కళ్యాణ లక్ష్మి సంతకాల కోసం లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా వాళ్ళు చదువుకున్న సర్టిఫికెట్లు మరియు మొదటి వివాహ సర్టిఫికెట్ల మీద సకాలంలో గెజిటెడ్ అధికారులు సంతకాలు చేసే విధంగా ఆదేశాలు జారి చేయాలని కోరారు.

# మెనూ ప్రకారం అంగన్వాడి పిల్లలకు పౌష్టికారం అందించాలి

**- ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి**

**- అంగన్వాడి కేంద్రాలలో టీచర్లు లేకపోతే చర్యలు తప్పవు**

**- అంగన్వాడి చిన్నారులకు నాణ్యమైన బోజనాన్ని అందించాలి**

**- అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ పిడి**

మునుగోడు, మేజర్‌న్యూస్ : మెనూ ప్రకారం అంగన్వాడి పిల్లలకు పౌష్టికారం అందించాలి అని ఐసిడిఎస్ పిడి కె.కృష్ణవేణి సిబ్బందికి సూచించారు.మంగళవారం మునుగోడు ప్రాజెక్టు లోని మునుగోడు 3, చీకటి మామిడి 1, వెల్మకన్న 1,2, గట్టుప్పల్ 1,2,3 అంగన్వాడి కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయ పాలన పాటించని అంగన్వాడి సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.అంగన్వాడి కేంద్రాలలో సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరించకూడదని కోరారు.అంగన్వాడి చిన్నారులకు నాణ్యమైన బోజనాన్ని అందించాలన్నారు. ప్రీస్కూల్ పిల్లలు, ప్రీస్కూల్ కార్యక్రమాలను గమనించారు. సర్వేలో ఉన్న ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పిల్లలందరూ అంగన్వాడి కేంద్రమునకు హాజరయ్యేలా చూడాలని కోరారు. మెనూ ప్రకారం వంట చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. బియ్యం, పప్పు, గుడ్లు క్వాలిటీని చెక్ చేశారు. ప్రతిరోజు అంగన్వాడి సిబ్బంది వాడే ట్రాకర్ యాప్‌లను పరిశీలించారు. పిల్లలకు అందించే బాలామృతం ప్లస్ తినిపిస్తున్నారా లేదా అని టీచర్‌ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలి అని, టీచర్లకు తగు సూచనలు చేశారు. ప్రి స్కూల్ పిల్లలు చేసిన కార్యక్రమాల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఏసిడిపిఓ డి.వెంకటమ్మ, సూపర్వైజర్లు ఎం.శివేష, జె.యాదమ్మ ఉన్నారు.



# విద్యార్థుల వివరాల నమోదులో ఎలాంటి తప్పులు దొర్లరాదు

**అర్హత గల విద్యార్థులకి రవాణా సౌకర్యం**



సిఆర్‌పి, యంఐఎస్ కోఆర్డినేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకి వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్ నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (యుడిఐఎస్‌ఇ ప్లస్) కి సంబంధించి సిఆర్‌పి, యంఐయస్ కో ఆర్డినేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్‌లకు నిర్వహించిన వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యుడిఐఎస్‌ఇ ప్లస్‌లో విద్యార్థుల వివరాలు, ఉపాధ్యాయుల వివరాలు, పాఠశాల మౌళిక సదుపాయాలకి సంబంధించిన వివరాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా పాఠశాల నుండి సేకరించి జిల్లా కార్యాలయానికి పంపించాలన్నారు. ఆఫార్ ఐడి (ఏపిఏఏఆర్ ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) లకి సంబంధించి త్వరగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఇంటర్ యాక్టివ్ ప్లాట్ ఫైనాన్స్‌లో భాగంగా మంజూరైన డిజిటల్ టివిలను ఉపయోగించి విద్యార్థులకు డిజిటల్ తరగతులు బోధించాలని సూచించారు. పిజిఐ (పర్ ఫార్మింగ్ గ్రేడింగ్ ఇండెక్స్)లో వెనుకంజలో ఉన్నందున పాఠశాల స్థాయిలో వివరాలు ఖచ్చితంగా సేకరించి యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులన్ని ఫోటో క్యాప్చర్‌లను యాప్‌లో నమోదు చేయాలన్నారు. పాఠశాలకి రవాణా సమస్యతో ఇబ్బంది పడే విద్యార్థుల కొరకు ప్రతి విద్యార్థికి ప్రభుత్వం రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల నుండి విద్యార్థి ఇంటికి 1 కి.మీ దూరంగా ఉన్న విద్యార్థులను, ప్రాథమికోన్నత పాఠశాల నుండి 3 కి.మీ.లు అలాగే ఉన్నత పాఠశాల నుండి విద్యార్థి ఇంటికి 5 కి.మీలు ఉన్న విద్యార్థులని త్వరగా గుర్తించి జాబితాను పంపించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రవణ్‌కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో విజయఢంకా మ్రోగించాలి

**- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ :స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ విజయఢంకా మ్రోగించాలి అని ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని మైసిరెడ్డిపల్లి గ్రామపరిధిలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలలోకి ప్రతి కార్యకర్త తీసుకుపోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి మండలానికి ఎక్కవ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలను విడుతల వారిగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థుల కృషికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలానికి కొండపోచమ్మ ప్రాజెక్ట్‌ద్వారా చెఱువులను నింపుతామని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గోపాలపురం నుంచి కెనాల్ ద్వారా తిమ్మాపురం, సోలిపేట క్రింది చెఱువులకు గోదావరి జలాలను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సింగిర్తి మల్లేష్, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ ప్రసిడెంట్ బైసు రాజేష్ పైలెట్, నియోజకవర్గ నాయకులు జూపల్లి శ్రీకాంత్, పీఏసియస్ వైస్ ఛైర్మన్ ఏనుగు కొండల్‌రెడ్డి, చీర్ల సత్యనారాయణ, మండల నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజాసమస్యలు వెలికితీయడంలో పత్రికలు ముందుండాలి

**- ఆర్డీవో శ్రీనివాసులు**



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ప్రజా సమస్యలు వెలికితీయడంలో పత్రికలు ముందుండాలని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు.మంగళవారం ఆర్డీవో కార్యాలయం నందు టియూడబ్ల్యూజే( ఐజేయూ) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పిల్లలమరి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి జానీ పాషా ఆధ్వర్యంలో ఆర్డీవో శ్రీనివాస్‌లు,డిఏవో రాజేందరెడ్డితో కలసి ప్రెస్‌క్లబ్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు ముందు ఉంచడంలో పత్రికలు ప్రధాన పాత్రను పోషించాలని,అట్టడుగు ప్రజలకు అండగా ఉండాలన్నారు.కార్యక్రమంలో జర్నలిస్టులు ఎన్.నరేందర్‌రెడ్డి, బసవోజు శ్రీనివాస చారి,దేవరం రామ్‌రెడ్డి,ఆర్‌పి గౌడ్, కీత రామనాథం,వెంకటరెడ్డి, ఇందిరాల రామకృష్ణ, కోమరాజు అంజయ్య, ఇట్టిమళ్ల రామకృష్ణ,షేక్ మీరా,శేషం రాజు,సిహెచ్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

# మంత్రి ఇలాఖాలో మార్కెట్ కమిటీ పోస్ట్ ఖాళీ...!

**- నామినేటెడ్ పోస్టుల కోసం ఆశావాహుల ఎదురుచూపులు**

హుజూర్‌నగర్,మేజర్‌న్యూస్ః హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కొత్త ప్రభుత్వం కొలువుదీరి సంవత్సరం దాటిన నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్రంలో కీలక మంత్రిగా ఉన్న కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇలాఖాలోనే ఇప్పటికి ఖాళీగా ఉండటంతో మార్కెట్ పరిధిలోని పార్టీ సీనియర్ నాయకులంతా చైర్మన్ పదవికోసం ఎదురుచూస్తున్నారు.నియోజకవర్గంలో రెండు మార్కెట్ కమిటీ చైర్మన్ పోస్టులు ఉండగా అందులో నేరేడుచర్ల మార్కెట్ కమిటీకి ఆరునెలల క్రితమే నూతన కమిటీ ఏర్పాటు చేయగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి మాత్రం ఇప్పటికి పాలకమండలి నియమించకపోవడంతో పార్టీలో దీర్ఘకాలికంగా పనిచేస్తూ సీనియర్ నాయకులుగా కొనసాగుతున్న కొందరు నేతలతో పాటు ఎన్నికల సమయంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆశీస్సులతో వచ్చిన కొందరు నేతలు సైతం చైర్మన్ పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అతని సతీమణి రాధిక దేశ్‌ముఖ్, సీనియర్ నాయకులు చక్కర వీరారెడ్డి, మరికొందరు సీనియర్ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికి నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్టుల కోసం ప్రత్యేకంగా సీనియర్ నాయకులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి మంత్రి ఉత్తమ్ నివేదిక తెప్పించుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటు అయి సంవతర్సం దాటిన నామినెటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహులకు ఏ పదవులు దక్కకపోవడంతో నాయకులు తీవ్ర నైరాశ్యంలో ఉన్నారు. హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవితో పాటు జిల్లా,రాష్ట్రస్థాయిలో కచ్చితంగా మాకు ఏదో ఒక పదవి వస్తుందన్న ఆశతో ఉన్న నాయకులు మంత్రి చొరవ చూపకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు చేసే ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో స్థానిక సంస్థలలో పోటీ చేయని, నామినెటెడ్ పదవుల కోసమే ఎదురుచూసే నేతలు మాత్రం మంత్రి నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. పరిమిత కాలంలో నామినేటెడ్ పోస్టులు ఇప్పటికే ఇచ్చి ఉంటే ప్రభుత్వ పాలనాకాలంలో మరొకరికి కూడా అవకాశాలు దక్కేవని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగకముందే నామినేటెడ్ ఖాళీ పదవుల భర్తీ చేస్తారా లేక అనంతరం చేస్తారా వేచి చూడాలి మరి.

# వ్యక్తిపై దాడిచేసిన వ్యక్తులపై కేసు నమోదు

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః వ్యక్తిపై దాడిచేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.మంగళవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన గంజి శివ సోమవారం రాత్రి తన షాపు మూసివేసి తిరిగి తన యొక్క మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా శాంతిస్థూపం వద్దకు రాగానే పట్టణానికి చెందిన కస్తాల యాకూబ్ మరో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు గంజి శివ మోటార్ సైకిల్‌ను అడ్డగించి క్రిందపడవేసి కొట్టి గాయపర చినారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పార్ధివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే భగత్





హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం, రామడుగు గ్రామం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు తండ్రి కూరాకుల లింగయ్య యాదవ్ అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి పార్ధివదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించిన మాజీఎమ్మెల్యే నోముల భగత్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, జాటావత్ రవి నాయక్, మాజీ సర్పంచ్ మజ్జిగపు వెంకట్రాం రెడ్డి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గుండెయిన వెంకటేశ్వర్లు, చేగొండి కృష్ణా యాదవ్, మజ్జిగపు నర్సిరెడ్డి. పల్లెబోయిన సైదయ్య, కడారి అంజయ్య కూరాకుల సోములు కూరాకుల అంజయ్య. పిల్లి నారాయణ, పిల్లి రామయ్య, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ప్రమాదకర సమస్యలను గుర్తించి వెంటనే రిఫరల్ చేయాలి

## - డాక్టర్ మనోహర్

భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ నిబంధనలను అధిగమించకుండా అధిక ప్రమాదకరమైన సమస్యలను గుర్తించి వెంటనే రిఫరల్ భువనగిరి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మనోహర్ అన్నారు. మంగళవారం భువనగిరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మహిళా ఆరోగ్య కార్యకర్తలకు సమీకృత అధిక ప్రమాదకర సమస్యలను గుర్తించుట, నిర్వహణ శిక్షణ కార్యక్రమమును ఆర్మన్ స్వచంద సంస్థ వారిచే ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ నీడ్ అసెస్మెంట్, ఆరోగ్య సేవల వితరణ కమ్యూనిటీ హెల్త్ కేర్ అంతరాలను గుర్తించడం, పరిష్కరించడం అధిక ప్రమాద గర్భ అంతరాలను గుర్తించినప్పటికీ చివరి వరకు సమగ్ర మార్గదర్శకాలు లేకపోవుట, నిర్వహణ చికిత్స కోసం ఉన్నత కేంద్రాలకు మహిళలను ఎప్పుడు ఎక్కడికి పంపడం ఆరోగ్య కార్యకర్తలకు తెలిపారు. చాలామంది మహిళలు నవజాతి శిశువులకు శాపంగా మారుతుందని ఆలస్యంగా గుర్తించి రిఫరల్ చేయుట ద్వారా వచ్చే అనర్ధాలను నివారించడానికి ఈ శిక్షణ కార్యక్రమము ఉపయోగపడుతుందని తెలిపారు. డాక్టర్ యశోద మాట్లాడుతూ మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారిని ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, జిల్లాలో గర్భిణీ స్త్రీలకి మెరుగైన సేవలు, సురక్షిత ప్రశావాలు, మాతృ మరణాలు లేకుండా చేయడం, హై రిస్క్ గర్భధారణ, గుండె సంబంధిత వ్యాధులు, శ్వాస సమస్యలు, క్షయ వ్యాధి, పిల్లల పుట్టుక, సంబంధిత సమస్యలు, జ్వరం వంటి అంశాల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆర్మన్ స్వచంద సంస్థ హైదరాబాద్ సిబ్బంది డాక్టర్. రోహిణి, స్త్రీ వైద్య నిపుణులు, డాక్టర్. శివకుమార్ శిక్షణకు సంబందించిన కోర్సు మెటీరియల్‌ని సరఫరా చేసి గ్రామస్తాయిలో వారి యొక్క విధుల గురించి శిక్షణ ద్వారా క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్ఓ డాక్టర్ శిల్పిన్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. సాయి శోభ, డిప్యూటీ డెమో వి.అంజయ్య,హెల్త్ ఎడ్యుకేటర్లు జిల్లా లోని మహిళా ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మతిస్థిమితం లేకుండ మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం

**- ఆబోతుల కిరణ్ కుమార్ - ఎస్ఎల్ఎన్ఎస్ వెనకాల వెంచర్ ఎవరిది ?**

**- 6 కోట్లతో రంజాన్ తోఫా ఇవ్వలేదా ! - నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు ఇవ్వలేదా!**

**- పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం**



భువనగిరి, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక ప్రైవేటు సంస్థ భువనగిరి నియోజకవర్గంలో పైళ్ల శేఖర్ రెడ్డి పాలన బాగుందా కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాలన బాగుందా అని నిర్వహిస్తే ప్రజలందరూ శేఖర్ రెడ్డి పాలన బాగుందని ఓటింగ్ ద్వారా చెప్పడాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ వాళ్ళ స్థాయికి తగ్గట్టుగా కాకుండా సోయీ లేకుండా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పైన మాట్లాడడం జరిగింది ఆ మాటలను ఖండిస్తూ మరొకసారి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు అని హెచ్చరించినారు. భువనగిరి పట్టణంలో మెయిన్ రోడ్డు, భువనగిరి పెద్ద చెరువు కట్ట, కాలేజీ గ్రౌండ్, అర్బన్ కాలనీ రోడ్డు, కిసాన్ నగర్ రోడ్డు, సమ్మద్ చౌరస్తా రోడ్డు, ఆజాద్ రోడ్డు, కందకం, కుమ్మరివాడ పెద్ద మోరీ, ప్రతి వార్డులో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, పార్కులు ఇలా ఎన్నో మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. అదేవిధంగా కల్యాణ లక్ష్మి షాది ముబారక్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టి లక్ష రూపాయల చెక్కులను అందిస్తే చెక్కుతో పాటు వధూవరులకు పట్టు వస్త్రాలను మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి సొంత నిధులతో అందివ్వడం జరిగింది అని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో ప్రతి రంజాన్‌కి ముస్లిం సోదరులకు రంజాన్ కీట్లను సుమారు 6 కోట్ల రూపాయలతో అందరికీ రంజాన్ కిట్లను ఇవ్వడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా ముస్లిం సోదరులు రంజాన్, బక్రీద్ రోజు నమాజ్ చదవడానికి ఈద్గా సరిపోవడం లేదనే ఆలోచనతో కొత్త ఈద్గా కోసం స్థలాన్ని కేటాయిస్తూ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేసింది మీ కండ్లకు కనిపించడం లేదా ? ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకోవడానికి ఆర్థిక సహాయం చేసిన మహా నాయకుడు మాజీ ఎమ్మెల్యే. తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని, పాలన చేస్తున్న ఎమ్మెల్యే కూర్చునే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, జిల్లా గ్రంథాలయం కొత్త భవనాన్ని నిర్మించింది కూడా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అని తెలిపారు. గత అసెంబ్లీ ఎలక్షన్ల ప్రచారంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలాడుతూ రాయగిరి నుండి ఆర్ఆర్ఆర్ రోడ్డును మేము గెలిస్తే తప్పకుండా మార్చేస్తామని మాయమాటలు చెప్పి గెలిచాక మోసం చేస్తూ కనీసం ఆ గ్రామాలలో తిరగలేని పరిస్థితిలో ఉన్నారు మీరు అని అన్నారు. ఈ క్రమంలో రైతులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే రైతులతో పాటు ధర్నా నిర్వహిస్తే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారు. మా మాజీ ఎమ్మెల్యే భూమిలో ప్రభుత్వ భూమి ఉంది అని ఆరోపిస్తూ గుట్టలన్నీ కబ్జా చేశారని, మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు కదా, మరి మీరు అధికారం మీ చేతుల్లోనే ఉంది కదా సర్వే చేపించి ప్రభుత్వ భూమి నిజంగానే ఉంటే ఆ భూమిని ప్రభుత్వం తీసుకోవాల్సిందిగా విలేకరుల ద్వారా కాంగ్రెస్ నాయకులకు తెలియజేస్తున్నాము అని అన్నారు. ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కాలేజ్ వెనకాల ఏవైతే కొండలు గుట్టలు తీసేసి వెంచర్ చేస్తున్నారని మీరు పదేపదే మాట్లాడుతున్నారో ఆ గుట్టలు కుంభం శ్రీరామ్ రెడ్డి పైన ఉన్నాయి కదా,గుట్టలు తీసేసి మీరే కదా వెంచర్లు చేసింది. కాంగ్రెస్ నాయకులు స్థాయి మీరీ మాట్లాడితే బిఆర్ఎస్ కార్యకర్తలు కూడా ఇక ముందు సహించరు అని హెచ్చరించినారు. వారి స్థాయికి తగ్గట్టుగా మాట్లాడి వారి స్థాయిని వారు కాపాడుకోవాల్సిందిగా హెచ్చరిస్తూ ఉన్నాం. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కాజాజుముద్దీన్, తాడం బిక్షపతి నాయకులు సిద్దుల పద్మ , బర్రె రమేష్, బబ్లు, తుమ్మల పాండు, కాజం, ఇస్మాయిల్, శివ, సుభాష్, ముజీబ్, అంజద్, చాగంటి నరసింహ, మల్లేష్, అమీరుద్దీన్, ఆమీర్, సైదులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్వామివారు “గరుడ వాహనం పై” ఊరేగింపు సేవ

## వైభవంగా స్వామివారి దివ్య విమాన రథోత్సవం





యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన పాత గుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం నిత్యారాధనల అనంతరం పారాయణీకులచే, చతుర్వేద పారాయణములు, నిత్య హవనములు, మూలమంత్ర, మూర్తిమంత్ర జపములు శ్రీ లక్ష్మీ అష్టోత్తర నామ జపములు నిర్వహించబడినవి. అనంతరము ఉదయము 11: 30 నిమిషములకు శ్రీ స్వామివారి అమ్మవారల కళ్యాణ ఉత్సవమూర్తులను అలంకరించి “గరుడవాహన” సేవలో ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, పారాయనీకులు ఊరేగింపు సేవ నిర్వహించినారు. ఈ వేడుకలు జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఆలయ ఈవో ఏ.భాస్కర రావు, ఉప కార్యనిర్వాహణాధికారి, సహాయ కార్యనిర్వాహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. సాయంకాలము నిత్యారాధనల అనంతరం రథంగా హోమము, రథ బలి శ్రీ స్వామి వారి దివ్య విమాన రథోత్సవము మొదలగు వేడుకలను ప్రధాన అర్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, పారాయనీకులు, వేద పండితులచే నిర్వహింపబడినవి. సర్వాంగ సుందరముగా రంగు,రంగుల పుష్పాలతో అలంకరించిన రథముపై ఉత్సవమూర్తులను వేం చేపు చేసి భక్తుల మంగళ హారతులతో, నామ సంకీర్తనలతో అంగరంగ వైభవముగా భక్తకోటిని అనుగ్రహించుటకు తిరువీధులలో ఊరేగింపు సేవ నిర్వహించినారు.